పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా



### భారీ వర్షాలకు కొంద్రుపల్లిలో

# మట్టి ఇంటి గోడలు నేలమట్టం

**నిరుపేద కుటుంబం ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకలు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై22**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు జర్రెల పంచాయితీ కొంద్రుపల్లి గ్రామంలో వండలం సన్యాసిరావుకు చెందిన మట్టి ఇల్లు గోడలు వర్షానికి తడిచి నేలమట్టమయ్యాయి. ఇంకా భారీ వర్షాలు పడుతుండటంతో మిగిలిన గోడలు కూడా కూలిపోతాయేమోనని భయంతో బిక్కుబిక్కుమని వారు అక్కడ నివసిస్తున్నారు. నిరుపేదలైన ఈ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# నిర్మాణంలో లేదు నిర్లక్ష్యం...

# వర్షం వల్లే ఆగింది!

### 4 కల్వర్టు లతో మూడు కిలోమీటర్ల మేర నిర్మాణమైన "జాజుల బంధ" రోడ్డు



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 22:**

జాజుల బంద గ్రావెల్ రోడ్డు సరవేగంగా నిర్మాణ పనులు సాగుతున్నప్పటికీ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణం గానే మండలంలోని మూలపేట పంచాయితీ మారుమూల జాజుల బంధ గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడింది. జాజుల బంధ గ్రామానికి సుమారు 6 కిలోమీటర్ల మేర 200 మీటర్ల పొడవు గల గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి కోటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు మంజూరు అవడంతో ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మాణ పనులను వేగవంతం చేసి నాలుగు కల్వర్టు లతో కూడిన మూడు కిలోమీటర్ల పొడవు గల రూ. 29 లక్షల విలువగల గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే ఈ లోగా తుఫాన్ ప్రభావంతో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం, అంతరాయం కలిగాయి. రేపో, మాపో వర్షాలు తగ్గితే మరల పనులను కాంట్రాక్టర్ తో పున ప్రారంభించ నున్నట్లు ఇంజనీరింగ్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సమయత్త మవుతున్నారు. అయితే రెండు చోట్ల పెద్ద పెద్ద రాయి పనుకులు ఉండటంతో వాటిని బ్లాస్టింగ్ చేసేందుకు గాను శాఖపరమైన

4

### మురికి కూపం

# దుర్గంధ భరితం



### దోమలు బాబోయ్ దోమలు

### అధికారుల అనాలోచిత నిర్మాణాలు

### పనుల జాప్యంతో అవస్థలు పడుతున్న ప్రజలు

### *13 వ వార్డు లో నత్త నడక న అభివృద్ధి పనులు*

**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 22**

విశాఖ తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ ఆపరేషన్ కాలనీలో ఎన్నికల వాగ్దానంలో భాగంగా వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు రెండు కోట్ల రూపాయలతో ప్రధాన కాలువలకు మరామత్ పనులు చేపట్టారు. మొదటినుండి పనులు నత్త నడకన సాగుతున్నాయంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికలు ముగిసాయి ఎక్కడ పనులు అక్కడే ఉండడంతో నిర్మాణ పనులు జాప్యంతో ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వర్టుల మధ్యలో త్రాగునీటి పైపులు ఇతర పైపులు ఉండటంతో నీటితోపాటు చెత్త ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయి. చెత్త ఎక్కడికి అక్కడే ఆగిపోవడంతో ఎక్కడ మురికి అక్కడే ఉండిపోవడం ఆ ప్రాంతం తీవ్ర దుర్గంధం వ్యాపించడం దోమల వృద్ధి చెంది సాయంత్రం అయితే దోమలు బెడద ఎక్కువగా ఉందని దోమలకు దుర్గందానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రజలు మురికి దుర్గం భరించలేక అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోవడం నీటి ప్రవాహానికి చెత్త సమస్యగా మారింది. క్రొత్త కల్వర్టు లు నిర్మించకపోవడం కోట్లు ఖర్చుపెట్టి

4

### కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్ముతున్న ప్రైవేటు పెట్రోల్ బంకు నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలి

*-జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు సోనియా ప్రసన్నకుమార్.*

*జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం*

*- తహసిల్దార్ రఫిజాన్*



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 22.**

ముంచంగిపుట్టు మండల కేంద్రం పరిధిలో గల ఏనుగురాయి పంచాయతీ సెల్లూమ్ గ్రామ సమీపంలో గల "రిలయన్స్ ప్రైవేటు పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్,డీజిల్ విక్రయాలు విచ్చలవిడిగా సాగిస్తున్నారని తక్షణమే బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకుని బంకును సీజ్ చేయాలని అల్లూరి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు సోనియా ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ రఫిజాన్ కు కల్తీ ఇంధనంపై పలు ఆధారాలతో సహా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు సోనియా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉంటున్న మైదాన ప్రాంతావాసి ప్రొక్లేయిన్ యాజమాని గుడివాడ చిన్న ఆదివారం ఉదయం రూ.5వేల రూపాయల విలువైన డీజిల్ ను కొట్టించుకోగా.. కొద్ది దూరం ప్రయాణించే లోపే జేసిబి వాహనం మొరాయించిందని ఇదేంటని పరిశీలిస్తే డీజిల్ ట్యాంకులో నీరు దర్శనమిచ్చిందన్నారు. జేసిబి యజమానికు అనుమానం రావడంతో అదే బంకులో ఓ లీటరు ఖాళీ బాటిల్ ను తీసుకువెళ్లి డీజిల్ వేయించి పరిశీలించగా..వాటిలో సగానికిపైగా నీళ్లు ఉన్నట్లు జేసిబి యజమాని గుర్తించాడని,బంకు సిబ్బంది, యజమానికు తెలియజేసి

తరువాయి 4లో..

### ఆసుపత్రికి వెళ్ళుటకు ఆలస్యం కావడంతోనే గర్భిణీ కడుపులో బిడ్డ మృతి

**రోడ్డు, బ్రిడ్జి సౌకర్యం లేక సుమారు 70 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఆసుపత్రి చేరిక**

**పాడేరు ఆసుపత్రిలో సిజరింగ్ చేసి చనిపోయిన శిశువును తీసిన వైద్యులు.**

**-లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ - కొర్ర త్రినాథ్**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 22**

రహదారిలేక ఆసుపత్రికి తరలించుటకు ఆలస్యం కావడంతోనే గర్భిణీ కడుపులో శిశువు మృతి చెందిందని, సమయానికి ఆసుపత్రిలో చేర్చి ఉంటే శిశువు

తరువాయి 4లో..



### మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

**జి వి ఎంసి ఇంచార్జ్ కమిషనర్ జిల్లా కలెక్టర్ హరెంధిర ప్రసాద్**

**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 22**

జివిఎంసి ఇన్ చార్జ్ కమిషనర్ మరియు విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ప్రకటన విడుదల. ఆగష్టు 7 న ఎన్నికల, అనంతరం ఫలితాలు విడుదల జివిఎంసి స్థాయ సంఘం కాలపరిమితి ముగిసినందున, తదుపరి స్థాయీ సంఘ సభ్యులనుఎన్ను

తరువాయి 4లో..



# ప్రాణాలు ఫణంగా పెట్టి....

# విధుల్లోకి...!

### విధులకు హాజరైన యు. చీడిపాలెం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది


**కొయ్యూరు పెన్ పవర్ జూలై 22:**

ఎట్టి పరిస్థితుల్లోనూ విధులకు హాజరు అవ్వాలన్న ఆ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది చిత్తశుద్ధి. వారి ప్రాణాలను ఫణంగా పెట్టి, పొంగి ప్రవహిస్తున్న గడ్డ దాటేలా చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో గడ్డలు పొంగి ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మండలంలోని యు చీడీ పాలెం పంచాయితీ గొట్లపాడు కాలువ కూడా ఉధృతంగా ప్రవహిస్తుంది. అయితే సోమవారం యు. చీడిపాలెం పీహెచ్సీకి విధులకు ఎలాగైనా హాజరవ్వాలని భావించిన వైద్యాధికారులు డాక్టర్ జై ప్రకాష్, డాక్టర్ హేమంత్, వైద్య సిబ్బంది గ్రామస్తుల సాయంతో ప్రాణాలను ఫనంగా పెట్టి మరి ప్రమాదకర గడ్డను దాటి విధులకు హాజరవ్వడం చూపరులకు విస్మయానికి గురిచేసింది.

మూడవ పేజీ తరువాయి

## మురికి కూపం

# దుర్గంధ భరితం



చేస్తున్న అభివృద్ధి పనులపై అవగాహన లేకపోవడంతో స్థానిక ప్రజల నుండి విమర్శలు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు పనులు పునర్ నిర్మించాలని కాలువలో ఉన్న మంచినీటి పైపులలో నీరు కలుషితం అవుతుందని తద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైనా అధికారులు జరుగుతున్న పనులపై దృష్టి సారించి త్వరిత గతిన పనులు పూర్తిచేయాలని కల్వర్టు పనులు పరిశీలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నిర్మాణంలో లేదు నిర్లక్ష్యం...

# వర్షం వల్లే ఆగింది!

అనుమతికై స్థానిక పోలీసులను కోరనున్నట్టు మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎటువంటి ఉద్దేశపూర్వక జాప్యంగానీ, నిర్లక్ష్యంగానే ఉండబోవని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం వివరించారు.

**విధులు నిర్వహిస్తున్న విమర్శలు రావడం పై అధికారుల మనస్థాపం:** సక్రమంగా విధులు నిర్వహిస్తున్న, విమర్శలు రావడంపై మండలంలోని కొంతమంది మండల స్థాయి అధికారులు తీవ్ర మనస్థాపం చెందుతున్నట్టు తెలుస్తుంది. ఇటీవల మండలంలోని జాజుల బంధ గ్రామానికి పౌష్టికాహారం అందలేదంటూ, గ్రామానికి చెందినపాఠశాల తెరవలేదంటూ, గ్రామానికి నిర్మించే రోడ్డు నిర్మాణం సాగలేదంటూ పలు విమర్శలు వెల్లువెత్తాయి. జరిగిన, జరుగుతున్న పనులకు సంబంధించి నిరాదర ఆరోపణలతో స్వయాన జిల్లా కలెక్టర్ వంటి ఉన్నత అధికారులకు పోస్టులు చేస్తున్నడంపై కొంతమంది మండల స్థాయి అధికారులు నిర్వేదం, నిట్టూర్పు వ్యక్తం చేస్తున్నారు. అవకతవకలు, నిర్లక్ష్యం జరిగితే ఫిర్యాదులు చేయడంలో తప్పు లేదని, విధులు నిర్వహిస్తున్నప్పటికీ అదే పనిగా ఫిర్యాదులు చేస్తుండటంపై మండల స్థాయి అధికారులు ఆవేదన చెందుతున్నట్టు కనిపిస్తుంది.

## కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్ముతున్న ప్రైవేటు పెట్రోల్ బంకు నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలి



వాహనంలో కొట్టించిన డీజిల్ ను తీసి చూడగా అధిక శాతం నీళ్లే ఉన్నట్లు గుర్తించిన బాధితుడు గుడివాడ చిన్న తనకు ఫోన్ లో సంప్రదించారని చెప్పారు. విషయం తెలుసుకుని బంకును సందర్శించి కల్తీ ఇంధనంపై పెట్రోల్ బంకు సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకుని కల్తీ డీజిల్ ను పరిశీలించగా సగానికిపైగా నీళ్లు ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ బంకులో పెట్రోల్ కొట్టించుకున్న అందరూ ఇబ్బందులు పడ్డారని, కల్తీ పెట్రోల్, డీజిల్ తో వాహనాలు కొద్ది కాలానికి చెడిపోతున్నాయనిఅన్నారు. పెట్రోల్ బంకు యజమానులు అక్రమ సంపాదనకు పాల్పడి కల్తీలు చేస్తున్నారని, దీంతో సామాన్యులు వాహనాలు చెడిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం లేదని, నిబంధనలు తుంగలో తొక్కిఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, క్వాలిటీ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని చెప్పారు. అధికారులు మామూల మత్తులకు అలవాటు పడి పెట్రోల్ బంకులపై పర్యవేక్షణ లేక బంకు యజమానుల అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, దీనివల్ల వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వారన్నారు. కల్తీ పెట్రోల్ అమ్ముతున్న బంకును సీజ్ చేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కల్తీ డిజిల్ పెట్రోల్ విషయం పై వివరణ మండలతహసీల్దార్ రఫీ జాన్ వివరణ కోరగా పలు పిర్యాదు వచ్చిందని ఈ రోజు జిల్లా విజిలెన్స్ మెంబర్ సభ్యులు సోనియా ప్రసన్న కుమార్ పిర్యాదు చేసారని సంబందించిన జిల్లా అధికారులు దృష్టి కి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకొంటామని అన్నారు.

## ఆసుపత్రికి వెళ్ళుటకు ఆలస్యం కావడంతోనే గర్భిణీ కడుపులో బిడ్డ మృతి






కూడ క్షేమంగా ఉండేదని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ముంచంగిపుట్ట మండలం, అత్యంత మారుమూల లక్ష్మీపురం పంచాయతీ, కోడాపుట్టు గ్రామానికి చెందిన కొర్ర సోనాయ్ (25) అనే నిండు గర్భిణి శుక్రవారం అర్ధరాత్రి నుంచి పురిటి నొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడిందని, ఆసుపత్రికి తరలించాలన్న భారీ వర్షం వల్ల గెడ్డ వాగు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వంతెనలేక గెడ్డ దాటలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షం వల్ల బయటకు రాని పరిస్థితిలో రెండు రోజులు ఇంట్లోనే ఉండిపోయారని తెలిపారు. పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో వేరే గత్యంతరం లేక, తన భర్త నాగేశ్వరరావు పక్క గ్రామం నుండి ప్రైవేటు జీపు కిరాయికి తెచ్చుకొని ఆ వాహనంలో ఒడిస్సా రాష్ట్రం బెజ్జంగి మీదుగా సుమారు 70 కిలోమీటర్లు ప్రయాణం చేసి తిరిగి ముంచంగిపుట్టు సిహెచ్ సి లో చేర్పించారన్నారు. సిహెచ్ సిలో పరీక్షించిన అనంతరం పాడేరు ఆసుపత్రికి తరలించరని అక్కడ వైద్యులు సిజరింగ్ చేసి చనిపోయిన శిశువును తీశారన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లడంతోనే తల్లి ప్రాణాలు అయినా రక్షించ గలిగారని, లేకుంటే ఆ తల్లి ప్రాణం కూడ పోయి ఉండేది అన్నారు. గ్రామంలో రోడ్డు, బ్రిడ్జి సౌకర్యం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోడపుట్టు గ్రామంలో బ్రిడ్జి మరియు రోడ్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

కొనుటకు జూలై 22న ఎన్నికల నోటీసు జారీ. 22 జూలై నుండి తేది ఆగస్టు7వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమీషనర్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ 31 జూలై ఉదయం 11.00 గంటల నుండి నామినేషన్ల స్క్రూటినీ ఆగస్టు 3 మధ్యానం 03.00 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు తుదిగడువు ఆగస్టు 7 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు అనంతరం ఫలితాలు.



FORM- II
(See rule: 6)
ELECTION NOTICE

Election to Standing Committee, Greater Visakhapatnam Municipal Corporation

Roc No. 485/Sec. Sect/SA/2021 Dated. 22.07.2024

Whereas, the Government of Andhra Pradesh by G O. Ms. No. 49 Municipal Administration & Urban Development (G2) Department dated. 29.04.2021 have issued orders constituting a Standing Committee for Greater Visakhapatnam Municipal Corporation with 10 (ten) members.

Now, therefore, I, the Commissioner, Greater Visakhapatnam Municipal Corporation hereby call upon the voters whose names appear in the voters list published under rule 4 of the rules issued in G.O. Ms. No. 59 Municipal Administration & Urban Development (UBS) Department, dated 10.02.2010 to elect the members of the Standing Committee of the Greater Visakhapatnam Municipal Corporation according to the programme appended and as per the rules issued in the aforesaid G.O.

Place: Visakhapatnam.
Dated: 22.07.2024

Signature of the Commissioner I/c & District Collector

Note:- (1) The total number of members to be elected to the Standing Committee is 10 (Ten).
(2) Every voter shall have as many votes as there are members to be elected to the Standing Committee.

PROGRAMME OF ELECTION:

1) Date of Publication of Election notice : 22.07.2024
2) Dates on which nominations can be filed before the Commissioner or Officer authorized by the Commissioner : From 22.07.2024 To 30.07.2024 (Both days inclusive From 11.00 AM to 03.00 PM)
3) Place at which Nominations can be filed : Chambers of Additional Commissioner (General), GVMC Main Office, Visakhapatnam
4) Date of publication of the list of nominations received : 30.07.2024
5) Date and the time during which the Nominations will be taken up scrutiny by the Commissioner: 31.07.2024 (11.00 AM to 03.00 PM)




## భారీ వర్షం కూడ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఏవో మధుసూదన్ రావు

రైతులకు సూచనలు సలహాలు








**గూడెం కొత్త వీధి పెన్ పవర్ జులై 22**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారి తుచ్చ మధుసూదన్ రావు సోమవారం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో వ్యవసాయ పొలాలను పరిశీలించటం కొరకు వివిధ గ్రామాలలో పర్యటించారు. గత నాలుగైదు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండటంతో రైతులు వేసిన పంటలు వేరుశనగ, వరి, ఇతర పంటలకు తెగుళ్లు సోకటం, వర్షాలకు కొట్టుకుపోవడం వంటివి ఏమైనా జరిగాయేమోనని పరిశీలించారు. దేరల గ్రామంలో రైతులు వేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. అలాగే పలు గ్రామాలను పర్యటించి రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వరి పొలాల ఉడుపు కొరకు సిద్ధమవుతుండటంతో రైతులకు సూచనలు సలహాలు చేశారు. వరి నారుమళ్లు కొట్టుకొని పోకుండా సరైన రక్షణ గట్లు వేసుకోవాలని సూచించారు. వరి నారుమళ్లు కొట్టుకొని పోతే రైతులకు మళ్ళీ విత్తనాలు పంపిణీ చేయడం కొరకు అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని సూచించారు. రైతులకు ఎప్పుడెప్పుడు అందుబాటులో ఉంటామని వ్యవసాయానికి సంబంధించి ఈ సలహాలు సూచనలు కావాలన్నా సంప్రదించవచ్చునని ఏవో మధుసూదన్ రావు రైతులకు తెలిపారు. రైతు సేవ కేంద్రం వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ రైతులకు పూర్తిస్థాయిలో సలహాలు ఇవ్వాలి అని కోరారు.

## సంతబొమ్మాళి పాఠశాలలో టిఎల్ఎం మేళా..

**టిఎల్ఎంతో సులభతర భోదన: ఎం ఈ ఓ -చిన్నవాడు**





**సంతబొమ్మాళి, పెన్ పవర్, జులై 22**

విద్యార్థులకు సులభతర భోదనకు భోధానోప కారణాలు (టి ఎల్ ఎం ) ఎంతో దోహద పడతాయని మండల విద్యాశాఖాధి కారి జలుమూరు చిన్నవాడు అన్నారు. సంతబోమ్మాలి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తః వారం రోజులు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టిఎల్ఎం మేళా లో ఎం ఈ ఓ ముఖ్య అతిధి గాపాల్గొన్నారు. గ్రామపెద్దలు,ఉపాధ్యాయులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు మేళా ను ప్రారంభించారు. ఈ మేళా లో ఎం ఈ ఓ మాట్లాడుతూ పాఠశాల లో ఉండే వస్తువులు తో విద్యార్థుల కు సులభం గా అర్థమయ్యే విదంగా తయారు చేసే బోధానోపకరణాలు విద్యాబోధనలో ఎంతో ఉపయోగపడతాయాన్నారు. లో కాస్ట్ నో కాస్ట్ తయారు చేయాలనీ ఎం ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, ఎల్వి రమణ, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, విద్యార్థులు తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు నష్టపోయారు- నష్టపరిహారం అందించాలి

### టిడిపి నాయకులు కిడారి రమేష్



జి.మాడుగుల/ గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూలై 22

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి జిల్లాలో ప్రజలు నష్టపోయారని జి.మాడుగుల మండలం బోయితీలి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బూత్ ఇంచార్జ్ కిడారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జి. మాడుగుల మండలంలో బోయితిలి,కిల్లంకోట పంచాయతీల గ్రామ ప్రజల పొలాలు గీత మునిగాయి అని, వరి నారుమళ్లు కొట్టుకొని పోయి తీవ్ర నష్టం సంబంధించిందని తక్షణమే సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎలమంచిలి టైక్వాండో క్రీడాకారులకు బంగారు, కాంస్య పతకాలు



అనకాపల్లి (పెన్ పవర్ )జూలై 22

ఈనెల 19,20 తేదీలలో గుంటూరు జిల్లా రేపల్లె లో 3% ఏపీ స్టేట్ సబ్ జూనియర్, కేడిట్ టైక్వాండో కొరిగి, పూమ్స్ ఛాంపియన్షిప్ 2024 నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన అనకాపల్లి డిస్టిక్ క్రీడా వికాస కేంద్రం ఎలమంచిలి టైక్వాండో క్రీడాకారులు నలుగురు పాల్గొన్నారు, ఈ క్రీడా సమరంలో ముగ్గురు బంగారు పతకాలు,1 కాంస్య పతకం సాధించారు . వీరిలో ముగ్గురు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. వీళ్ళని జనరల్ సెక్రెటరీ రెడ్డి రామ్ చరణ్ , ప్రెసిడెంట్ %జు% కొండలరావు అభినందించారు. వీళ్లు ఆగస్టు 16,17 తేదీల్లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కాన్పూర్ లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొంటారని అని తెలియజేశారు, క్రీడాకారులను స్పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (సాప్) కోచ్ ఎన్.వి.ఎన్. రమేష్, క్రీడాకారుల తల్లిదండ్రులు అభినందించారు. క్రీడాకారులందరూ జాతీయ స్థాయిలో కూడా పథకాలు సాధించాలని ఆశా భావం వ్యక్తం చేశారు .

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




గాజువాక పెన్ పవర్, జూలై 22

జి.వి.యం.సి 73 వ వార్డు పరిధి వుడా కాలనీ లో ఉన్న కేజియా అనాథ ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు బి.బి.ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బలగ.బాలు నాయుడు ఆధ్వర్యంలో పది వేల విలువ గల స్టడీ మెటీరియల్ అందచేశారు భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు హారిక,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకాలను క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలి

### మండల ప్రత్యేక అధికారి జీవీ.లక్ష్మి

నాతవరం పెన్ పవర్ (జూలై 22)

వర్షాలు దృష్ట్యా రక్షిత మంచినీటి పథకాలను క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి జీవీ. లక్ష్మీ అన్నారు. సోమవారం సోమవారం నాతవరం మండలంవర్షాలు దృష్ట్యా రక్షిత మంచినీటి పథకాలను క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి జీవీ.లక్ష్మీ అన్నారు.సోమవారం మండలంలో గల గుమ్మడిగొండ పంచాయతీ శివారు చిక్కుడుపాలెం వద్దనున్న రక్షిత మంచినీటి పథకం,మన్యపురట్ల రోడ్లో ఉన్న పంపు హౌస్ ని ఎం.పి.డి.వో జె.రాంబాబు,ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ.డి.రాజేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున మంచినీటి పథకాలలో వర్షపు నీరు,బురద చేరకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలనే కార్యదర్శులకు సూచించారు.పైపులను లీకేజీ లో ఉన్న వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలని సూచించారు.గ్రామములో డ్రైనేజీల్ని పూడిక తీసి శుభ్రం చేయాలని మంచి నీటి బావులని క్లోరినేషన్ చేయాలని మరియు డయేరియా,సీజనల్ ద్వారా జ్వరాలు వస్తున్నందున గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.సింహాద్రి నాయుడు,జె.చినబాబు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో భాధితులకు సహాయం అందించండి

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,చింతూరు, పాడేరు,పెన్ పవర్,జూలై 22

వరద సహాయ సహకారాలు వరద బాధితులకు సకాలంలో అందించే విధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం చింతూరు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఆర్డబ్ల్యుయస్ ద్వారా వాటర్ ప్యాకెట్లు సరఫరాతో పాటు పాడైన బోర్లు రిపేర్లకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రోడ్లు కట్ వివరాలు తయారు చేసే సమర్పించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముంపు మండలాల్లోని గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. సుమారు 226 మందిని గర్భిణీ స్త్రీలను దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగిందని,ప్రతి మండలంలో మొబైల్ మెడికల్ క్యాంపులు, పునరావాస కేంద్రాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఏపీ ఈపీడీసీఎల్ విధ్యుత్ సరఫరా,తొలగింపు వివరాలు ముందుగానే వరద బాధితులను తెలియజేయాలని ఆదేశించారు.



పంచాయతీరాజ్ శాఖ ద్వారా అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కొండలరావును ఆదేశించారు. మత్స్యశాఖ ద్వారా ముంపునకు గురయ్యే చేపల చెరువులు గూర్చి ఆరా తీశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన 1132 మెట్రిక్ టన్నుల బియ్యం ముందుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 554 మెట్రిక్ టన్నుల బియ్యం వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బంగాళ దుంపలు, కూరగాయలు,వంటనూనె వరద బాధితుల కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వరద సహాయక చర్యలు



గూర్చి ప్రజలను అప్రమత్తం చేయాలని,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ రకాలైన సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే,రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్,చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య,పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, డిఎంహెచ్ ఓ జమల్ భాష,డిపిఓ కొండలరావు.డిఎల్ పి ఓ రఘునందన్,ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్ ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దూకుడు పెంచిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల... సర్వసభ్య సమావేశాల్లో ప్రశ్నలతో అధికారులకు చుక్కలు..

### కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా నడుచుకోవాలంటూ హెచ్చరిక.



పెన్ పవర్ ( పరవాడ) జూలై 23

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. పంచ్ డైలాగులతో ప్రశ్నల వర్షం కురిపిస్తూ అధికారులకు చుక్కల చూపిస్తున్నారు. పరవాడ ,సబ్బవరం మండలాల్లో ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో అధికారులతో సమీక్ష నిర్వహించిన పంచకర్ల తనదైన శైలిలో దూకుడు పెంచారు. ముఖ్యంగా రెవెన్యూ, మైన్స్, పొల్యూషన్, పంచాయతీ, విద్యుత్, విద్య ,వైద్య, ఆరోగ్యం తదితర శాఖలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పొల్యూషన్ ,గనుల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు రాకపోవడంతో కన్నెర్ర చేశారు. బాగా విధులు నిర్వహిస్తున్న అధికారులను మెచ్చుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై మండిపడుతూ సభ్యులు అడుగుతున్న ప్రశ్నలపై అధికారుల నుండి సమాధానాలు రాబడుతూ సమీక్ష సమావేశాలను రక్తి కట్టించారు. రానున్న రోజుల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు ఏ విధంగా జరుగుతాయో ముందుగానే అధికారులకు తెలిసి వచ్చేలా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు మొదలైన సమీక్ష సమావేశాలను మధ్యాహ్నం 3 అవుతున్నా విడిచి పెట్టకుండా ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసిన తీరు రానున్న రోజుల్లో పంచకర్ల మార్కు ఎలా ఉండబోతుందో చేతలతో చెప్పకనే చెప్పారు. సమగ్ర నివేదికలతో రాకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బాగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై ప్రశంసల వర్షం కురిపిస్తూ సర్వసభ్య సభ్యులను ఆకర్షించారు. పార్టీలకతీతంగా పంచాయతీల వారీగా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇస్తూ సభ్యులతో పాటు అధికారులకు కూడా ఆశ్చర్యం కలిగించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో అధికారుల నుండి తనదైన శైలిలో సమాధానాలు రాబట్టారు. అన్ని శాఖల మీద మంచి పట్టు సంపాదించిన పంచకర్ల పెందుర్తి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పట్టించడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా అధికారులను మంచి చేసుకునే క్రమంలో భాగంగా అధికారుల ఏమైనా సమస్యలు ఉంటే తాను పరిష్కరిస్తానని ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలని చెప్పిన తీరు అధికారులను సైతం ఆకట్టుకుంది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోనే ఫార్మాసిటీ కాలుష్య ప్రభావిత గ్రామం తాడి తరలింపుకు సంబంధించి ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి పంపించి తాడి తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన తీరు తాడి గ్రామస్తులను సైతం ఆశ్చర్యచికితులను చేశారు. అంతేకాకుండా తాడి తరలింపుకు సంబంధించి అదనపు భూసేకరణ కూడా చేసే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించడం హర్షనీయం. పంచకర్ల మాట ఇచ్చాడు అంటే చేస్తాడు అని సగటు పంచకర్ల అభిమానలు చెప్పుకునే విధంగా పంచకర్ల వ్యవహరించడం పట్ల జనసైనికులు ఉబ్బితబ్బి అవుతున్నారు.

## గూడెం కాలనీలో భారీ వర్షానికి నేలమట్టమైన మెకానిక్ షెడ్



గూడెం కొత్త వీధి పెన్ పవర్ జూలై 22

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గూడెం కాలనీలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఆదివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో మెకానిక్ మునియండి కి చెందిన మెకానిక్ షెడ్ నేలమట్టమయింది. మెకానిక్ షెడ్ వద్ద ఉన్న సుమారు 5 బైకులు ధ్వంసం అయినట్లు మెకానిక్ మునియండి తెలిపారు.అధికారులు స్పందించి తమకు సహాయం చేయాలని ఆయన కోరారు.

## సేవ్ డెమోక్రసీ అంటూ నల్ల కండువాలతో అసెంబ్లీకి పాడేరు ఎమ్మెల్యే





స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 22

సేవ్ డెమోక్రసీ అంటూ నల్ల కండువాతో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తో కలిసి అసెంబ్లీ కి వెళ్లారు. ఎన్డీఏ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని మాజీ సీఎం జగన్ తో కలిసి నల్ల కండువాలతో ఫ్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ శ్రేణులపై దాడులు అధికమయ్యాయి అని శాంతి భద్రతలు అదుపులోకి తేవాలని డిమాండ్ చేశారు.

## వర్షం వల్ల జిల్లాలోని నష్ట వివరాలు అందజేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22

జిల్లాలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వలన జరి గిన నష్టం వివరాలను తక్షణమే అందజేయా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమానికి ముం దు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశా న్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్.డీ. ఓ డి.హు స్సేన్ సాహెబ్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టం నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా సమర్పించాలని సంబంధిత శాఖలైన వ్యవసాయ, ఉద్యా నవన శాఖలు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటి పారుదల, జీ.వీ.ఎం.సి,విద్యుత్, ఫైర్ తదితర శాఖలను కలెక్టర్ ఆదేశించారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, జీ.వీ.ఎం.సీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పై గ్రామసభ

### ముఖ్య అతథిగా పాల్గొన్న సర్పంచ్ సిరిపురపు.

పరవాడ (పెన్ పవర్ )జూలై 22

గ్రామ సచివాలయం లో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు , తదితర విషయాలు పైన చర్చించడం జరిగింది. గ్రామంలో జరిగిన పనుల్లో భాగంగా వేతనాలు తదితర అంశాలపై సోషల్ ఆడిట్ చేసి నివేదికలు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , వార్డు మెంబెర్ లు పైల హరీష్, వర్రీ పైడం నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పైల రామ చంద్రరావు, సుపెరిండెంట్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, టెక్నికేల్ అసిస్టెంట్ నాయుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయమూర్తులకు మధ్యవర్తిత్వం పై 40 గంటల శిక్షణా



విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22

జూలై22 నుంచి జూలై 27 తేదీ వరకు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయమూ ర్తులకు మధ్యవర్తిత్వంపై 40 గంటల శిక్షణా కార్యక్రమం స్థానిక నూతన కోర్టుల సముదాయ భవనంలో సోమవారం ఉదయం ప్రారంభమ య్యింది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వారు.ఆలపాటి గిరిధర్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి. విశాఖపట్నం.జునైద్ అహ్మద్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్




సెషన్స్ జడ్జి, శ్రీకాకుళం. బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి. విజయనగరం. యు.యు. ప్రసాద్, %ııı% ఎడిషనల్.జిల్లా మరియు సెషన్స్ జడ్జి-కమ్- స్పెషల్ ఏసీబీ కేసుల-కమ్-న్యాయ మూర్తి ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి, విశాఖపట్నం.సీహెచ్. సురేందర్ సింగ్, గౌరవనీ యులైన సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం %ఇ% సంధి ప్రాజెక్ట్ కమిటీ యొక్క సీనియర్ శిక్షకుడు (ఏం.సి పి సి), న్యూఢిల్లీ.వి. పి. తంకచన్, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం %ఇ% సంధి ప్రాజెక్ట్ కమిటీ ((ఏం.సి పి సి) న్యూ ఢిల్లీ యొక్క శిక్షకుడు. శ్రీమతి ఎం.వెంకట శేషమ్మ, కార్యదర్శి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ-కమ్-సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విశాఖపట్నం.

# చంద్రబాబు నాయుడు విజనరీ గల నాయకుడు అని గవర్నర్ చెప్పడం పట్ల హర్షం

## గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం అక్షర సత్యం -గవర్నర్ ప్రసంగాన్ని జగన్ అండ్ కో అడ్డుకో వడం ప్రజాస్వామ్య విరుద్ధం

## జగన్ ఢిల్లీకి పిల్లిలా పారిపోతున్నారు - తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22**

నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా మెరుగైన పరిపాలన అందించడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం మధ్యా హ్నం సిరిపురంలో ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ మాటలు తాను చెబుతున్నవి కాదని.. గవర్నర్ అబ్దుల్ నజీర్ చెప్పిన అక్షర సత్యాలు అన్నారు. చంద్రబాబు విజనరీ గల నాయకుడని పరిపా లన దక్షతపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించడం పట్ల బి.వి.రామ్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు సత్తా ఏమిటో రాష్ట్ర శాసనసభలో గవర్నర్ ప్రసంగాన్ని బట్టి ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రెవెన్యూ లోటును, ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని గవర్నర్ పేర్కొన్నారు అన్నా రు. అయితే చంద్రబాబు విజన్ ఉన్న నాయకు డు కావడంతో 2014 నుంచి 2019 వరకు రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందన్నా రు. మరో వైపు 2019 ఎన్నికల తర్వాత వైసీపీ పాలనలో రాష్ట్రం వెనకబడిందన్నారు. చంద్ర బాబు హయంలో వచ్చిన పెట్టుబడులు జగన్ హయంలో వెనక్కి వెళ్లిపోయాయని ప్రస్తావిం చారు. 2024 ఎన్నికలో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో



పయనింప జేస్తుందన్నారు. రాష్ట్ర భవిష్య త్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న రాష్ట్ర ప్రజలను గవర్నర్ అభినం దించారని, విజయం సాధించిన ప్రజా ప్రతినిధు లు అందరినీ అభినందించారన్నారు. ఇదిలా ఉండగా గవర్నర్ ప్రసంగాన్ని నిరసిస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడాన్ని బి.వి.రామ్ తప్పుపట్టారు. సభలో ప్రతి ఒక్కరూ హుందాగా ఉండాలని.. వైయస్ జగన్ అండ్ కో రాష్ట్ర గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఆ జాబితా ఎందుకు విడుదల చేయరుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 36 మంది ప్రాణాలు కోల్పోయారు అని చెబుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ జాబితాను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. మరో వైపు జగన్ ప్రజలకు మాయమాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు వెంటే ప్రజలు ఉంటా రని.. ఆర్థిక నేరగాడైన వైయస్ జగన్ మోహన్ రెడ్డితో ఉండేందుకు ఎవరూ మనస్ఫూర్తిగా అంగీకరించరన్నారు. చివరికి అతని నీడ కూడా అయిష్టంగానే జగన్ వెంట ఉంటుందని వ్యాఖ్యానించారు.సమాధానం చెప్పాల్సింది పోయి పిల్లిలా పారిపోతున్నారు,వై.యస్ జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అవకతవకల పై కూటమి ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రాలకు జగన్ అసెంబ్లీలోనే సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. కానీ శాసనసభలో తమ బండారం ఎక్కడ బయటపడుతుందోనని జగన్ ఢిల్లీకి పిల్లిలా పారిపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే అక్రమాలు జరిగాయంటూ ఢిల్లీలో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టేందుకు జగన్ సిద్ధం అవుతున్నా రన్నారు. అయితే ఆ ఫోటో ఎగ్జిబిషన్ను జగన్మోహన్ రెడ్డి అండ్ కో తప్ప ఇతర పార్టీల వారు ఎవరూ రారని ఎద్దేవా చేశారు.

# వర్షాలు కురుస్తున్నాయి అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలి

## తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కిదారి బీమ్ బాబు

**జి.మాడుగుల,గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జూలై 22**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత నాలుగైదు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బొయితిలి పంచాయతీ మాజీ సర్పంచ్ కిదారి బీంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని కావున వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉంటే దయచేసి కాలువలు దాటడానికి ప్రయత్నం చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు.అలాగే మట్టి ఇళ్లు, రేకుల ఇల్లులలో గోడలు వర్షానికి తడిసి కూలే ప్రమాదం అధికంగా ఉందని కావున జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తడిసిన విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవద్దని తడి వలన విద్యుత్ స్తంభాలలో కరెంటు సప్లై అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వరి నారుమళ్లు వర్షానికి నీట మునిగాయని అధికారులు నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని కోరారు.అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రజలకు ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు.దోమల నివారణకు, సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఉండటానికి పంచాయతీ సిబ్బంది మండల అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# కొనసాగుతున్న "జనసేన" సభ్యత్వ నమోదు ప్రక్రియ




**కొయ్యూరు పెన్ పవర్ జూలై 22:**

జన సైనికులకు, వీర మహిళల కుటుంబాలకు పార్టీ పరంగా అండగా ఉండాలన్న సదుద్దేశంతో పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ భారీ వర్షాల్లో కూడా మండలంలో కొనసాగుతున్నట్టు మండల పార్టీ నేతలు గూడెం లక్ష్మణ్, సాగిన బుజ్జిబాబు ఒక ప్రకటనలో ఈ మేరకుమండల జనసైనికులు గూడెపు శేషు పీటసుధీర్ ఆధ్వర్యంలో సోమవారం ఆడాకుల పంచాయితీ గ్రామాల్లోనూ చుట్టుపక్కల గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. ఈ నెల 28 వరకు మాత్రమే గడువు ఉన్నందున గతంలో క్రియాశీల సభ్యత్వం పొందినవారు రెవెన్యూవల్ చేయించుకోవాలని, కొత్తవారు విధిగా పొందాలని, మరిన్ని వివరాలకు 8500799424,9492455768 సెల్ నంబర్లను సంప్రదించాలని మండల జనసైనికులు కోరారు.

# వర్షాల కారణంగా ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్ రద్దు

## ఆ ఐదు సెంటర్లలో యధావిధిగా-ఎంపీడీవో లాలం సీతయ్య

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 22:**




ఈ నెల 23 నుండి మండలంలోని 23 గ్రామ సచివాలయ పరిధిలోని, 33 పంచాయితీల్లో షెడ్యూల్ ప్రకారం నిర్వహించదలచిన ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్ ను భారీ వర్షాల కారణంగా రద్దు చేసినట్టు కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అయితే మండలంలోని బంగారం పేట-1. ఆడాకుల, డౌనూరులో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్లు యధావిధిగా కొనసాగుతాయని, అలాగే మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో ఐటీడీఏకు చెందిన స్కూల్ అండ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎన్రోల్మెంట్ ఏజెన్సీ వారి రెండు మొబైల్ ఆధార్ సెంటర్లు మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో యధావిధిగా కొనసాగుతాయని ఎంపీడీవో లాలం సీతయ్య వివరించారు.

# హెల్మెట్ ధారణ పై అవగాహన సదస్సు

## ద్విచక్ర వాహనదారుడు మరియు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22**

రోడ్డుపైన ప్రయాణించు వాహనదారులకు మరియు వాహన యజమానులకు విశాఖ పట్నం సిటీ పోలీస్ విజ్ఞప్తి ద్విచక్ర వాహనదారుడు మరి యు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరిం చవలెనని, అలాగే హెల్మెట్ ధారణ పై అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియ జేయసినది. అందులో భాగంగా విశాఖ పట్నం సిటీ పోలీస్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు సిటీ పరిధిలో 44 ముఖ్య మైన కూడల్లలో పబ్లిక్ అడ్డ్రస్సింగ్ సిస్టం ల ద్వారా అవగా హన కల్పిం చడం జరుగుతుంది.1. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడపడం ప్రా ణాంతకం.2. ద్విచక్ర వాహనదారుడు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించి వాహనమును నడప. వలెను.3.అలాగే ద్విచక్ర వాహనము వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించవలెను.4. బి.ఐ.ఎస్ మార్క్ ఉన్న హెల్మెట్లను మాత్రమే ధరించాలి.5. బైక్ నడిపే వ్యక్తిగానీ మరియు వెనుక కూర్చున్న వ్యక్తిగానీ, ఇద్దరిలో ఏ ఒక్కరు హెల్మెట్ ధరించ కపోయినా రూ 1035,చలానా విధించబడును .6. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపి, ప్రమాదా నికి కారణ మైనట్లయితే వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలల పాటు సస్పెండ్ చేయబ డును.మీ వాహనం పైనా పోలీసు వారు విధిం చిన చలానాలు ఉన్నాయా? ఉంటే ఎన్ని ఉన్నా యి? ఏ విధంగా పేమెంట్ చేయాలి? మీ మొ బైల్ ఫోన్లో ప్లే స్టోర్ నుండి నెక్స్ట్ జెన్ ఎం పరిహాహన అనే అప్లికేషన్ డౌన్లోడ్




చేసుకోవ లెను ఈ అప్లికేషన్ నందు మీయొక్క డీటె. యిల్స్ నింపిన తర్వాత, ఎంపిన్ జనరేట్ చేసుకొనవలెను. %రిరిరి%. అప్లికేషన్లో ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్ అనే ఐకాన్ క్లిక్ చేసిన తర్వాత పేమెంట్ చల్లాన్ అనే ఆప్షన్ ఎంచుకొని, మీ వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నెంబర్, చివరి 5 అంకెల చసిస్ నెంబర్ మరియు చివరి ఐదు అంకెల ఇంజన్ నెంబర్ ఎంటర్ చేసి, మీ వాహనం పై ఉన్న చలానాలు తెలుసుకొని, మీకు నచ్చిన పేమెంట్ గేట్వే ఎంచుకొని పేమెంట్ చేయవలెను.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జోరు వాన సైతం లెక్క చేయక నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో 81 ఫిర్యాదులు

## ప్రతీ ఫిర్యాదును స్వయముగా తీసుకొ ని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్న డా.శంఖబ్రా త భాగ్చి





**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 21**

పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక((పి.జి.ఆర్. ఎస్)కు సోమవారం 81 ఫిర్యాదులు రావడం జరిగినది జోరు వాన సైతం లెక్క చేయక నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ వద్దకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును స్వ యముగా తీసుకొ ని, వారి సమస్యలను పూర్తి గా తెలుసు కొన్న సి.పి.ప్రజా ఫిర్యాదుల పరి ష్కారం ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి అని అధి కారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీసు కమీషన ర్,అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఇ% అడిషనల్ జిల్లా మేజి స్ట్రేట్ డా.శంఖబ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆధ్వ ర్యంలో ప్రతీ సోమవా రం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ((పి.జి.ఆర్. ఎస్) కార్యక్రమం సోమవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వ హించినారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక((పి.జి.ఆర్. ఎస్) కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ గారితో పాటుగా జా యింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. కే.ఫక్కీరప్ప, ఐ.పీ. ఎస్.,నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరి యు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు,ఎస్సైలు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొనీ, ఫిర్యా దులు స్వీకరించారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ((పి.జి. ఆర్. ఎస్) కార్యక్రమానికి 81 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వా రా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరి శీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లా డి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సం బంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య కు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసు . కోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరి తగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేది క((పి.జి.ఆర్. ఎస్) కార్యక్రమంలో ఫిర్యాదు దారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహా లు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలి

## ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 22**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్ని పంచాయతీల డిడిఓ సెక్రటరీలు, సచివాలయం కార్యదర్శులతో ఇఓపిఆర్డి పాపారావు తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అందులో ప్రధానంగా తుఫాన్ కారణంగా గత నాలుగైదు రోజుల నుండి మండలంలో భారీ వర్షాలు పడుతున్నాయి కాబట్టి పంచాయతీలో పాక్షికంగా గాని పూర్తిగా గాని నష్టం జరిగిన గృహాలకు, పంటలకు రోడ్లకు మొదలైన వాటికి జరిగిన నష్టాన్ని లెక్కించి అధికారులకు తెలియచేయాలని సూచించారు.అదేవిధంగా ఈనెల 23 మంగళవారం



నుండి 27 వరకు జరిగే ఆధార్ క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వారికి తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా చర్యలు చేపట్టాలని వివరించారు. పంచాయతీలలో పాగింగ్ చేయాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రపరచాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని వివరించారు. ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని ఆదేశించారు.15వ ఫైనాన్స్ నిధులు ఇంకా జమ రాలేదని,15వ ఫైనాన్స్ నిధులు వచ్చిన వెంటనే క్లాప్ మిత్రులకు జీతాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల సెక్రటరీలు, సచివాలయం కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ - మనక్ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్








**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22**

ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్డ్ రీసెర్చ్ మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్ (మనక్) కార్యక్రమ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. విద్యా శాఖ ఆధ్వర్యాన కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయిం ట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ, జిల్లా సైన్స్ అధికారి కె. ప్రసాద్ ఇతర జిల్లా అధికారులు భాగస్వా మ్యమై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, జీ.వీ.ఎం.సీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురి పై అత్యాచారం

# కఠిన శిక్ష విధించిన పోక్సో కోర్టు

## తండ్రికి 20 సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.12,000 జరిమానా విధించిన కోర్టు




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 22**

మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాల్ప డిన ఘటనలో, కన్న తండ్రి అయిన చోడిపల్లి మురళీ కృష్ణ కు 20 సంవత్సరాల కఠిన కారాగా ర శిక్షతో పాటు రూ 12,000 జరిమానా విధి స్తూ మరియు ప్రభుత్వము నుండి బాధితురాలి కి రూ.4,00, 000 పరిహారం చెల్లించాలని సం చలన తీర్పు వెలు వరించిన పోక్సో కోర్టు ము ద్దాయిలకి శిక్ష పడే విధంగా కృషి చేసిన అధికా రులకు డా. ఏ. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గారు ఈ సందర్భంగా అభినందిం చారు.

# అల్పపీడనంతో లంబసింగి ఘాటీలో భారీ వృక్షాలు నేలమట్టం





**చింతపల్లి జూలై 22 పెన్ పవర్**

అల్పపీడనం ప్రభావంతో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లు నేలకూలుతున్నాయి,బండరాళ్లు రహదారికి అడ్డంగా దొర్లుతున్నాయి గడిచిన రెండు వారాల నుంచి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా లంబసింగి ఘాట్ రోడ్డు కోతకు గురై చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారికి అడ్డంగా భారీ వృక్షాలు,బండరాళ్లు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి.ఈ కారణం చేతనే రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ రహదారిలో వాహనాల రాకపోకలను నిషేధించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎన్ దినేష్ కుమార్ఆదేశాలు జారీ చేశారు.సోమవారం తెల్లవారుజామున ఘాట్ రోడ్ లో భారీ వృక్షం నేల కూలింది విషయం తెలుసుకున్న ఎస్ఐ అరుణ్ కిరణ్ తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.హెడ్ కానిస్టేబుల్ గెమ్మెలి సన్యాసిరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది రహదారికి అడ్డంగా కూలిన వృక్షాన్ని జెసిబి యంత్రం సహాయంతో తొలగించారు.దీంతో సుమారు రెండు గంటల పాటు వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది.వర్షానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులనెదుర్కొన్నారు.కొండ రహదారికి ఇరువైపుల నిక్షిప్తమై ఉన్న భారీ వృక్షాలను,బండ రాళ్ళను తొలగించాలని వాహన చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# గిరి రైతులు జాగ్రత్తలు తీసుకోండి

### మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత

**చింతపల్లి జులై 22 పెన్ పవర్**

అల్ప పీడనం కారణంగా జిల్లాలో అధిక వర్షాలు కురుస్తుండడంతో గిరి రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. సోమవారం నాడు పంచాయతీ పరిధిలోని కందులగాది, మల్లవరం, చిన్నగడ్డ గ్రామాల్లో పర్యటించి ఆయా రైతుల వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ పొలం పనుల్లో జాగ్రత్తలు పాటించాలని, ఎవరి పొలం వద్దనైనా విద్యుత్ స్తంభాలు లేదా వైర్లు ఉన్నట్లయితే అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు పూర్తిగా తడవటం వల్ల దానిలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని, చెట్లు ఉన్నచోట విద్యుత్ వైర్లు వెళ్ళినట్లయితే ఆ చెట్టు పరిసరాలలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు వహించాలని అన్నారు. అనంతరం చిన్నగడ్డ గ్రామంలో నేషనల్ హైవే 516ఇ రోడ్ విస్తరణలో భాగంగా ఆ గ్రామంలో నిర్మిస్తున్న వంతెన కారణంగా వంతెన కింద ఉన్న మునిగిపోయిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. స్థానిక రైతులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద మట్టి పెద్ద ఎత్తున నిల్వ ఉండిపోవడంతో మర్రి రాము అనే రైతుకు సంబంధించిన పంట పొలాలు పూర్తిగా నీట మునిగిందని



దానివల్ల పంట మొత్తం పాడైపోయిందని సదరు రైతు ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఆమె తక్షణమే నేషనల్ హైవే సంబంధిత గుత్తేదారుని ఫోన్లో సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించడంతో గుత్తెదారు సానుకూలంగా స్పందించి వంతెన నిర్మాణం కోసం తీసిన అడ్డుగా ఉన్న మట్టిని తొలగిస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామ ప్రజలతో ఆమె మాట్లాడుతూ ఎడతెరపలేని వర్షాలకు నీరు నిలువ అయ్యే అవకాశం ఉందని, దాంతో దోమలు వృద్ధి చెందుతాయని,



దీనివల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని కాబట్టి ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, ప్రజలందరూ కాచి వడగట్టిన వేడి నీటిని తాగాలని, నిద్రించే సమయంలో దోమతెరలను వినియోగించుకోవాలని, నిలువ ఉండిన మాంసాహారాలను తీసుకోరాదని, ఎప్పటికప్పుడు వండుకుని వేడిగా ఉన్న పదార్థాలనే భుజించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్రకళ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు గల్లంతు ఆచూకీ కై పోలీసులు గాలింపు

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 22:**



కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన యువకుడు గల్లంతు అయ్యినట్టు కుటుంబీకులు పోలీస్, రెవిన్యూ అధికార్లు కు పిర్యాదు చేశారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శరభన్నపాలెం నకు చెందిన రీమల జయవర్ధన్ (22)అనే యువకుడు ఆదివారం సాయింత్రం నుంచి కలిపించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారమే విశాఖ నుంచి స్వగ్రామం శరభన్నపాలెం వస్తున్నాడని, ఇంటికి వచ్చే క్రమంలో మార్గ మధ్యలో పెదమాకవరం వాగుపై వంతెన కొట్టుకుపోవటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దింతో ఆ యువకుడు ఇంటికి రాలేని పరిస్థితి తో ఎక్కడ కైనా చేరడా?లేక ఏమయింది? తెలియరాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. జయవర్ధన్ ఆచూకీ కై వెతికిన తెలియలేదని పేర్కొన్నారు.దింతో పోలీసులకు పిర్యాదు చేయటం తో ఎస్ ఐ రామకృష్ణ,తహసీల్దార్ రాజేశ్వరావు పర్యవేక్షణ లో అతని ఆచూకీ కై దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి



**సంతబొమ్మాళి, పెన్ పవర్, జులై 22**

మండలంలో నౌపడ రైల్వే గేటు, ఇజ్జువరం గ్రామ సమీపంలో సోమవారం గుర్తు తెలియని రైలు ఢీ కొని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి రైల్వే పోలీసులు వెళ్లి పరిశీలించగా మృతుడు టెక్కలి గొల్ల వీధి కి చెందిన కూన పెంటయ్య (53)గా గుర్తించారు. ఉదయం ఈ ఘటన జరిగి ఉంటుందని స్థానికులు అంటున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పలాస తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు.

## గిరిజన మత్స్యకారులు వేటకు వెళ్ళరాదు

### -మండల తహసిల్దార్ రఫీ జాన్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 22**

ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గిరిజన మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల రాదని మండల తహసిల్దార్ రఫీజన్ అన్నారు. దారేల పంచాయతీ, పెద్దపేట గ్రామాని సోమవారం సందర్శించిన ఆయన వరద ఉధృతికి కొట్టుకుపోయిన బోట్లు వివరాలను గిరిజన మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో మత్స్యకారుల వేటకు వెళ్ల రాదని, వరద ఉధృతికి కొట్టుకుపోయిన బోట్లు వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని గిరిజన మత్స్యకారులకు తహసిల్దార్ రఫీజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఎంపిటిసి ఎంపిటిసి పాంగి మల్లికార్జున రావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి, వీఆర్వో రమేష్, వీఆర్ఏ లోహితసు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వలన కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కిటుముల సర్పంచ్ రమణమ్మ

**చింతపల్లి జులై 22 పెన్ పవర్**



అల్పపీడన ద్రోణి ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల, వాటి వలన ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా మన్య ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాల కారణంగా అనేక రుగ్మతలు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వర్షాల కారణంగా త్రాగునీరు కలుషితమై డయేరియా, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. వ్యాధి సోకిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించు కోవాలని సూచించారు. తుఫాను ప్రభావంతో వ్యాధులు ప్రభల నున్నందున ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు.

## జెసిగా పదవీ భాధ్యతలు స్వీకరించిన డా. అభిషేక్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 22**



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా కర్నాటక రాష్ట్రానికి చెందిన ఎంబిబిఎస్ గ్రాడ్యుయేట్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ్ సోమవారం పదవీ భాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదివరకు గ్రామ,వార్డు సచివలయాల శాఖలో అదనపు సంచాలకులుగా పని చేసానని,ఇటీవల బదిలీలలో భాగంగా అల్లూరి జిల్లాకు జెసి గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.గతంలో అస్సాంలో కొంత కాలం గిరిజన ప్రాంతంలో పని చేసిన అనుభవం ఉన్నందున గిరిజన ప్రాంతానికి బదిలీపై రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గిరిజనులకు ఎంత చేయగలనో అంతా చేస్తానని,గిరిజనుల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో గల చింతూరు డివిజన్ లో వరద ప్రభావం ఉన్నందున అక్కడికి వెళ్లి వరద భాధితులకు ఎటువంటి సమస్యలు లేకుండా విమర్శలకు తావు లేకుండా నిత్యావసర, అడ్వాన్స్ రేషన్, మొదలగు సరుకులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా రేషన్ కార్డుల జారీలో సమస్యలు అధిగమించి అరులైన వారికి కార్డుల జారీకి కృషి చేస్తానని పేర్కొన్నారు.వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత జిల్లా కలెక్టర్ సూచనాదేశాల మేరకు జిల్లా అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని వివరించారు.

## ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి

### పాడేరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్: వనుము చిట్టబ్బాయి



**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 22**

ఉన్నత విద్యా కమిషన్ వారి ఆదేశాల మేరకు పాడేరు డిగ్రీ కళాశాల యందు జాతీయ సేవ పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి, శిరస్త్రానము( హెల్మెట్ ) ధరించటం వల్ల కలిగే ఉపయోగం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వన్ముచిట్టబ్బాయి మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు నడిపిన వారు, కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వలన అనుకోని ప్రమాదం జరిగితే తలకు గాయాలు కాకుండా రక్షణ ఏర్పడి ప్రాణాలు కాపాడుకోవచ్చునని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ చేయించుకోవాలని సూచించారు.ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటర్ ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి రమేష్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాలంటీర్లు తరచూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.గౌరీ శంకర్,జి.దామోదర్,గణేష్, భాస్కర్, వి.శంకర్రావు,జి. గోవిందరావు, సౌజన్య,నిర్మల, సుమిత్ర,జానకిరామ్,అచ్యుత్ ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలం అన్ని విధాల అప్రమత్తంగా ఉండాలి:సర్పంచ్ వనపల కాసులమ్మ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 22**

రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలు ఉన్న కారణంగా అధిక వర్షపాతం నమోదవుతున్న తరుణంలో మన గిరిజన ప్రాంతాలలో గేడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని అత్యవసర పరిస్థితులలో రాకపోకలు జరిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల వంచుల పంచాయతీ సర్పంచ్ వనపల కాసులమ్మ టరాజేష్ దంపతులు ప్రజలకు పిలుపునిచ్చారు. భారీ వర్షాల వల్ల పంట నష్టం, ఆస్తి నష్టం జరిగినచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ విషయం పట్ల అధికారులు రైతులకు అండగా నిలబడాలని కోరారు.వర్షాకాలంలో దోమల ప్రభావం గ్రామాలలో ఎక్కువగా ఉంటుందని దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.దోమ కాటు వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి పలు వ్యాధులకు చికిత్స అందించడంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ మండల వైద్యాధికారులు తగు సలహాలు సూచనలు ఇస్తూ తగిన మందులు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు..వర్షకాలం కారణంగా ప్రజలందరూ వేడి నీటిని మాత్రమే తాగాలని సలహా ఇచ్చారు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలను



తాకరాదు అని స్తంభాలు తడిగా ఉండటం వలన విద్యుత్ సప్లై జరిగి అవకాశాలు ఉన్నాయని అన్నారు. పశువుల కాపుకు వెళ్ళిన వారు చెట్ల క్రింద ఉండకుండా చూసుకోవాలని అన్నారు. సాధ్యమైనంత వరకు వాగులు వంకలు దాటకుండా ఉండాలని పిలుపునిచ్చారు.

## అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలి

### పీ.జీ.ఆర్.ఎస్. కు 189 వినతులు -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖసిటి, పెన్ పవర్, జూలై 22**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాఅధికారులను ఆదేశించా రు. ప్రతి సోమవారం అందే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్ణీత గడువు లోగా శాశ్వత పరి ష్కారం చూపాలని అధికారులను కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్.డీ.ఓ డి.హు స్సేన్ సాహెబ్ భాగస్వాములై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదికకు 189 అర్జీలు అందగా, వాటిలో పింఛన్ల మంజూరు, స్థానిక సమస్యల పరిష్కా రం కోరుతూ ఎక్కువగా వినతులు వచ్చాయి. మొత్తం అందిన అర్జీలలో 67 రెవిన్యూ శాఖ, 55 జీవీఎంసి, 21 పోలీస్ శాఖ, 46 ఇతర శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమై న పరిష్కారాన్ని చూపా లని అన్నారు. పనితీరు లో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, జీ.వీ.ఎం.సీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుమడ, బాబుశాల పంచాయతీలో 217 గొర్రెలు, మేకలకు ఎంటరోటాక్షేమియ వ్యాక్సినేషన్ కార్యక్రమం

### ముందు జాగ్రత్త తో జీవాలు సురక్షితం.

### పశు వైద్యాధికారిని: డాక్టర్ ఎం. సౌజన్య దేవి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 22**

ముంచంగిపుట్టు మండల పరిధిలో గల బాబుశాల, కుమడ పంచాయతీలకు చెందిన బలుగూడ, బురుగుమెట్ట గ్రామాలకు చెందిన సుమారు 217 మేకలు, గొర్రెలకు ఎంటరో టాక్షేమియ వ్యాక్సిన్ చేసినట్టు మండల పశు వైద్య అధికారిని డాక్టర్ సౌజన్య దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు, మేకలు వాన కాలంలో అనేక రోగలకు గురవుతుంటాయని, వర్షాకాలం లేత గడ్డిని తినడం, కలుషితమైన నీటిని తాగడం వల్ల బ్యాక్టీరియా వైరస్ లా ప్రభావంతో రోగల బారిన పడుతుంటాయి అన్నారు. ముందుగా గుర్తించకపోతే జబ్బు ముదిరి జీవాలు మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే జీవాలను రోగాల భారీ నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. 217 మేకలు, గొర్రెలకు కాకుండా బాగులేని 9 పశువులకు ట్రీట్మెంట్ చేయడం జరిగిందన్నారు. విడతల వారీగా గ్రామాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందని, రైతులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రఘురాం, రఘునాథ్, ఈశ్వరమ్మ, వెంకట్, రమేష్, బుచ్చిరాజు, తిరుపతి, బుద్దు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్ /గూడెం కొత్తవీధి,పాడేరు,పెన్ పవర్ జూలై 22:**

అల్లూరి సీతారామరాజుజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఈనెల 23వ తేదీన అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు సెలవు అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను తల్లిదండ్రులు బయటకు పంపించకూడదని చెప్పారు. అదేవిధంగా ప్రజలు గెడ్డలు, వాగులు దాటి ప్రయాణించ కూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు.



# శ్రీనివాసునికి పంచామృత అభిషేకాలు





గాజువాక : పెన్ పవర్, జూలై 22

జీవీఎంసీ 65 వ వార్డు పరిధి బాంబే కాలనీ కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం మైన శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికీ పంచామృత అభిషేకలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల తోపాటు ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం తోపాటు భక్తులచే స్వయంగా స్వామివారికీ పంచామృత అభిషేకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూరె మహేష్ బాబు దంపతులు హాజరయ్యారు.స్వామివారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ రకాల పళ్ళ రసాలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగినది.ఈ మహా పర్వదినం నాడు స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిత్తనీ అప్పల రెడ్డి, కొవిరి సత్యారావు, పెంటకోట రాజు, గొరుసు రామలక్ష్మి, ఆర్ . వేణుగోపాలరావు,పండూరి సత్యవతి, ఉషారాణి, చిన్నమ్మలు, తిరుమలరెడ్డి మంగ, మళ్ళ లక్ష్మి, భవాని, కాంతమ్మ, సేనాపతి వెంకటలక్ష్మి, వనవాడ వెంకటలక్ష్మి, హిమజ, కొంద్రపు చిట్టమ్మ, బండారు రామలక్ష్మి, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, గుంట పద్మావతి, మురళి రెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎన్సిసి క్యాండిడేట్ ఎన్రోల్మెంట్ చేయడం



దర్శి ,పెన్ పవర్ జులై 22

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొనకొండ నందు ఎన్సిసి క్యాండిడేట్ ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది ఈ ఎన్రోల్మెంట్ కోసం 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు నుండి సంతోష్కు సింగ్ మరియు ఇవి నారాయణ వచ్చారు. 8 తరగతి 9 తరగతి బాల బాలికలను ఫిజికల్గా పరీక్షించి మొత్తం 25 మంది ఎంపిక చేశారు బాలికలు 7 బాలురు 18 ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది పాఠశాల ఎన్సిసి కేర్ టేకర్ అయినా కాలే నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క ఆసక్తి ఎక్కువగా ఉన్నందువలన అదనంగా ఎన్రోల్మెంట్ కి అవకాశం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## పూసలపాడు పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి-2 రమణారెడ్డి

బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 22



బేస్తవారిపేట మండలం పూసలపాడు జడ్పీహెచ్ హై స్కూల్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-2 చెగిరెడ్డి వెంకట రమణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించిన ఉపాధ్యాయులు ఎంతమంది హాజరయ్యారు ఎంతమంది గైహాజరు అనే విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు విని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు హాజరు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం కుకింగ్ ఏజెన్సీ వారు భోజనాలు తయారు చేస్తున్నారా లేదా అనే విషయాలను హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, షూస్, విద్యార్థి సామాగ్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు.మరి ముఖ్యంగా అందరికీ పాఠ్యపుస్తకాలు బ్యాగులు అందకపోతే తమకు తెలియజేయాలని సూచించారు.ఇంకా ఎవరికైనా అవసరం ఉన్నచో ఆఫీసుకు తెలియజేయవలసిందిగా కోరినారు.


## సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

### అధికారులపై చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

### సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో




విషయము: సీలేరు పంచాయితీ సంబంధించి రేషన్ కోటా బియ్యం పంపిణీ పై జరుగుతున్న అవకతవకలకు విచారణ కొరకు

అయ్యా!

Sarpanch
Grama Panchayat
Sileru, G.K.Veedhi Mandalam
Alluri Sitharama Raju District.
సీలేరు గ్రామ పంచాయితీ సర్పంచ్

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 22

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పంచాయతీలో పంపిణీ జరుగుతున్న ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా సక్రమంగా జరగటం లేదని సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఆయన ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.గత నవంబర్ 2023 నుండి 2024 జులై వరకు పంపిణీ విషయంలో సక్రమంగా ప్రజలకు రేషన్ పంపిణీ జరగలేదని ఆయన తెలిపారు. మేము జిసిసి సేల్స్ వారిని అలాగే ఎండియూ ఆపరేటర్ వీరి ఇరువురిని రేషన్ పంపిణీ పూర్తిస్థాయిలో ఎందుకు జరగలేదని అడగగా జిసిసి వారు ఎండియు పంపిణీ చేసే వారి పైన, మరియు ఎండియు వారిని అడగగా జిసిసి వారిపై తగు కారణాలు చెబుతూ దాటవేస్తున్నారు. సీలేరు గ్రామపంచాయతీ పరిధిలో సుమారు ఒక వెయ్యి రెండు రేషన్ కార్డులు ఉన్నాయి. వాటికి గాను 666 మందికి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు.మిగిలిన 336 మందికి గత రెండు నెలల్లో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ జరగలేదు.ఈ విషయమై పూర్తి విచారణ జరిపి వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ఆగస్టు 1వ తేదీ నుండి రేషన్ బియ్యం తో పాటు ప్రభుత్వం సరఫరా చేసిన అన్ని సరుకులు మా పంచాయతీ ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బియ్యం పంపిణీలో అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి పేద గిరిజన కుటుంబాల వారికి న్యాయం చేకూర్చాలని కలెక్టర్కు సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో విజ్ఞప్తి చేశారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క కూలి డబ్బులు చెల్లించాలి

గూడెం కొత్త వీధి పెన్ పవర్ జులై 22

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనులకు కూలీ డబ్బులు ఖాతాల్లో చమచేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయతీ ప్రజలు డిమాండ్ చేశారు. సుమారు 6 వారాల కోరి డబ్బులు ఖాతాలో జమ చేయాల్సి ఉందని ఎన్నికల ముందు వరకు ఎప్పటి డబ్బులు అప్పుడు జమ చేసేవారని ఎన్నికలు జరిగి రెండు నెలలైనా ఇప్పటికింకా ఉపాధి హామీ కూలీల డబ్బులు జమ చేయకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోయారు. రెండు మూడు రోజుల్లో కూలీ డబ్బులు జమ అవుతాయని ప్రకటించారు కానీ ఇంతవరకు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మవారి దారకొండ పంచాయతీ పరిధిలో వాణిజ్య పంట అయిన రాజ్మా చిక్కుళ్ళు పంట పూర్తిగా పోయిందని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మాకు ఉపాధి హామీ పథకం పనులు ఊరటనిచ్చాయని కానీ ఆరు వారాల కూలీ డబ్బులు రెండు నెలలుగా మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధి కూలితోనే మా జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీ డబ్బులు మంజూరు చేయకపోవడం వలన మా



పిల్లలకు కనీసం యూనిఫామ్ దుస్తులు కూడా కుట్టించలేకపోతున్నామని అన్నారు. నిరుపేదలమైన మాకు తల్లికి వందనం లేదు, రైతు భరోసా లేదు, మరి వేరే కూలి పనులకు వెళ్దామంటే పది రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కావున అధికారులు స్పందించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన ఉపాధి హామీ పథకం పనులకు కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షాలకు నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

### జనసేన పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సీతారామ్



చింతపల్లి జులై 22 పెన్ పవర్

అల్పపీడన ప్రభావంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో వర్షం ప్రభావంతో నష్టపోయిన గ్రామస్తులను జనసేన జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందులో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతుందని, రహదారి ఎత్తులో నిర్మించడం వల్ల కింద ఉన్న ఇళ్లకు వర్షపు నీరు చేరి బురద మయమవుతుందని స్థానికులు ఆయన వద్ద మొరపెట్టుకున్నారు. అలాగే అధిక వర్షాల కారణంగా పిండి రామలక్ష్మి అనే మహిళ నివాస గృహం కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయిందని ఆయన వద్ద తన గోడు వెలిబుచ్చుకుంది. అంతేకాకుండా ఇలాగే వర్షాలు కొనసాగితే తమ గృహాలు కూడా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని గ్రామస్తులు నంబారి సత్యవతి, రమణ లు ఆయన ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యానికి మనం ఏం చేయగలమని, ఇటువంటి పరిస్థితులలోనే అప్రమత్తంగా ఉండాలని ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమస్యలను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, తుపాన్ తగ్గే వరకు సురక్షిత ప్రదేశాలలో ఉండాలని సూచించారు. ఇటువంటి పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయని, ఉన్నతాధికారులు తక్షణమే నివేదికలు సిద్ధం చేసి బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సీతారాం ప్రభుత్వాన్ని కోరారు.

## ఐదు లక్షల ప్రమాద భీమా చెక్ అందజేసిన నాగబాబు



పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 22

జనసేన క్రియాశీలక సభ్యత్వ భీమా 5 లక్షల చెక్ ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా అందుకున్న పుల్లల చెరువు మండలం శతకోడు గ్రామానికి చెందిన జనసైనికుడు కొఠారి గాలేయ్య కుటుంబ సభ్యులు. ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో 8నెలల క్రితం చనిపోయిన ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ నివాసి జన సైనికుడు కొఠారి గాలయ్య కుటుంబ సభ్యులకు సోమవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి పాకనాటి గౌతం రాజు సమక్షంలో గాలయ్య కుటుంబ సభ్యులకి జనసేన క్రియాశీల పార్టీ భీమ ఐదు లక్షలు ప్రమాద భీమా చెక్కును అందజేశారు. అనంతరం గాలెయ్యా కుంటుంబ సభ్యులు మాట్లాడుతూ జనసేనా పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఋణ పడి ఉంటామని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ మండల అధ్యక్షులు కొఠారి అచ్చయ్య, నామాల నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి బాడిద పాకాల గ్రామంలో రెండు ఇండ్లు ధ్వంసం

### వారిని ఆదుకోవాలని కోరిన వైసిపి నాయకుడు అంజి





గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 22

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి నగర్ బాడిదపాకలు గ్రామంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రెండు మట్టి ఇండ్లు ధ్వంసమయ్యాయి.వన మోజి చిన్న అమ్ములు యొక్క ఇల్లు పూర్తిగా ధ్వంసం అయిందని, మరొక వృద్ధురాలు యొక్క గృహం పాక్షికంగా దెబ్బతిందని కావున అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వారికి సహాయం చేయాలని స్థానిక నాయకుడు అరికట్ల అంజి కోరారు.

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన హామీ అమలు చేయాలి

### గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్ తక్షణమే నియమించాలి.

### ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర త్రినాథ్, ఎంఎం శ్రీను.

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 22.



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ లను నియమించాలని, గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీలు తక్షణమే నెరవేర్చాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర త్రినాథ్, ఎం ఎం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముంచంగిపుట్టు ఆసుపత్రిలో వివిధ పాఠశాలల నుండి చికిత్స నిమిత్తం వచ్చిన విద్యార్థుల యొక్క వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను వైసీపీ ప్రభుత్వం తొలగించిందని, పాఠశాలలో విద్యార్థుల అనారోగ్య సమస్యలు వస్తే కనీసం పట్టించుకునే వారే లేక ప్రతి ఏడాది పదుల సంఖ్యలో గిరిజన పాఠశాలలో విద్యార్థులు మరణిస్తున్నారు అన్నారు. రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గతంలో ఇచ్చిన హామీలు.. పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను చూసేవారు లేరని, హెల్త్ అసిస్టెంట్లను వైసిపి ప్రభుత్వం తొలగించిందని, టీడిపి కూటమి ప్రభుత్వంలో హెల్త్ అసిస్టెంట్ లను త్వరలోనే నియామకం చేస్తామని ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా విద్యార్థుల అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాని దృష్టిలో పెట్టుకొని తక్షణమే హెల్త్ అసిస్టెంట్ లను నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులు,విద్యార్థుల తల్లి తండ్రులతో కలసి ఉద్యమం చేస్తామన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, "శిక్షా సప్తాహ్" కార్యక్రమం

గిద్దలూరు, పెన్ పవర్ జూలై 22

గిద్దలూరు మండలంలోనిపొదిలికొండ కొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, "శిక్షా సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వనరులతో బోధన సామాగ్రి ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ తాము తయారు చేసిన బోధన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ బోధన సామాగ్రి విద్యార్థులకు విద్యా బోధన చేసేటప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హిందీ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com